# ప్రణాళికలు (2, 3, 4)

1. మూడో ప్రణాళికలో అత్యధిక కేటాయిం పులు వరుస క్రమంలో..

**జ:1. నీటి పారుదల – 35.32 శాతం**

**2. విద్యుత్ – 26.56 శాతం**

**3. సామాజిక సేవలు – 16 శాతం**

2. మూడో ప్రణాళిక మొత్తం కేటాయింపులు (పరివ్యయం) ఎంత? **జ: 326.79కోట్లు**

3. మూడో ప్రణాళికకు కేంద్రం అందించిన ఆర్థిక సహాయం ఎంత? **జ: 220 కోట్లు**

4. మూడో ప్రణాళికకు ఖర్చు చేసిన వాస్తవిక వ్యయం ఎంత? **జ: 352.42 కోట్లు**

5. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన మొదటి పూరిస్థాయి ప్రణాళిక?

**జ:మూడో ప్రణాళిక (1961–66)**

6. ఏ ప్రణాళికా కాలంలో ఆంధ్రరాష్ట్రం ఏర్పడింది?

**జ:మొదటి ప్రణాళికలో (1951–56)**

7. ఏ ప్రణాళిక కాలంలో ఆంధ్రప్రదేశ్ ఏర్పడింది?

**జ:రెండో ప్రణాళిక కాలంలో (1956–61)**

8. 1964–65లో ఏ పథకం విస్తరించి 'సాంద్ర వ్యవసాయ ప్రాంత పథకం' (ఐఏఏపీ – ఇం టెన్సివ్ అగ్రికల్చరల్ ఏరియా ప్రోగ్రాం)గా ప్రవేశపెట్టారు?

**జ:'సాంద్ర వ్యవసాయ జిల్లా పథకం' (ఐఏడీపీ – ఇంటెన్సివ్ అగ్రికల్చరల్ డిస్ట్రిక్ట్ ప్రోగ్రాం)**

9. ఐఏఏపీని దేశవ్యాప్తంగా ఎన్ని జిల్లాలో ప్రవేశపెట్టారు? **జ: 114**

10. ఐఏఏపీని ఆంధ్రప్రదేశ్‌లో ఎన్ని జిల్లాల్లో ప్రవేశపెట్టారు? **జ: 7**

11. ఐఏఏపీని ప్రవేశపెట్టిన రాష్ట్రంలోని జిల్లాలు?

**జ:1. పశ్చిమ గోదావరి 2 తూర్పు గోదావరి 3. కృష్ణ 4. గుంటూరు 5. కరీంనగర్ 6. వరంగల్ 7. మహబూబ్ నగర్**

12. ఐఏఏపీ రాష్ట్రంలో ఎన్ని బ్లాక్‌ల్లో అమలు పరిచారు? **జ: 117**

13. ఐఏడీపీ (ఇంటెన్సివ్ అగ్రికల్చరల్ డిస్ట్రిక్ట్ ప్రోగ్రాం)ని దేశవ్యాప్తంగా ఎన్ని జిల్లాల్లో అమలు చేశారు? **జ: 7**

14. ఐఏడీపీ సాంద్ర వ్యవసాయ జిల్లాల కార్య క్రమాన్ని ఆంధ్రప్రదేశ్‌లో ఏ జిల్లాలో అమలు చేశారు? **జ: పశ్చిమ గోదావరి**

15. 'ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ విశ్వవిద్యాలయం' ఎప్పుడు స్థాపించారు?

**జ:ఆంధ్రప్రదేశ్ అగ్రికల్చరల్ యూనివర్సిటీ పేరుతో 1964 జూన్ 12న హైదరాబాద్‌లోని రాజేంద్రనగ**

16. ఆంధ్రప్రదేశ్ అగ్రికల్చరల్ యూనివర్సిటీ పేరును ఏ విధంగా మార్చారు?

**జ:1996లో ఆచార్య ఎన్‌జీ రంగా అగ్రికల్చరల్ యూనివర్సిటీగా**

17. హిందూస్థాన్ ఏరోనాటికల్ లిమిటెడ్-(హెచ్ఏఎల్) ను హైదరాబాద్‌లో ఎప్పుడు స్థాపించారు?**జ: 1965**

18. భారత్ హెవీ ఎలక్ట్రికల్స్ లిమిటెడ్‌ను ఏ ప్రణాళికలో స్థాపించారు?

**జ:(1963) 3వ ప్రణాళికా కాలంలో**

19. 1963లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మొదటి సారిగా ఏ పరిశ్రమల అభివృద్ధి కోసం ప్ర పంచ బ్యాంకు నుంచి రుణాన్ని పొందింది?

**జ:విద్యుత్ పరిశ్రమ అభివృద్ధి (24 మిలియన్ డాలర్ల రుణాన్ని తీసుకున్నారు)**

20. ఇండియన్ డ్రగ్స్ అండ్ ఫార్మాస్యూటికల్స్ లిమిటెడ్ (ఐడీపీఎల్) ను హైదరాబాద్‌లో ఎప్పుడు స్థాపించారు? **జ: 1961**

21. రాజమండ్రిలోని పేపర్‌మిల్‌ని ఏ ప్రణాళికలో ఆధునికీకరించారు?

**జ:మూడో ప్రణాళికలో (1964)**

22. ఆంధ్రప్రదేశ్‌లో మొదటి గొర్రెల ఫారాన్ని ఎక్కడ నెలకొల్పారు?

**జ:కావలి – నెల్లూరు జిల్లా**

23. తుంగభద్ర జల విద్యుత్ ప్రాజెక్ట్, రామగుండం థర్మల్ విద్యుత్ ప్రాజెక్ట్‌లు ఏ ప్రణాళికలో పూర్తయ్యాయి?

**జ:మూడో ప్రణాళిక**

24. మూడో ప్రణాళిక కాలంలో 445 చిన్న విత్తన కేంద్రాలు దేనికోసం ఏర్పాటు చేశారు?

**జ:ఆంధ్రప్రదేశ్‌లో మేలురకం విత్తనాల అభి వృద్ధికోసం**

25. మూడో ప్రణాళిక కాలంలో పాల కేంద్రాలు ఎక్కడ ఏర్పాటు చేశారు?

**జ:హైదరాబాద్, విజయవాడ**

26. చైనాతో యుద్ధం ఎప్పుడు జరిగింది?

**జ:1962 (మూడో ప్రణాళిక కాలంలో)**

27. పాకిస్తాన్‌తో యుద్ధం ఎప్పుడు జరిగింది?

**జ:1965 (మూడో ప్రణాళిక కాలంలో)**

28. 3వ ప్రణాళిక వృద్ధి లక్ష్యం ఎంత?

**జ:5.6**

29. మూడో ప్రణాళిక వాస్తవ వృద్ధి ఎంత?

**జ:2.72**

30. పూర్తిగా విఫలమైన ప్రణాళిక ఏది?

**జ:మూడో ప్రణాళిక**

31. మూడో ప్రణాళిక తర్వాత అమలైన ప్రణాళికలు ఏవి?

**జ:వార్షిక ప్రణాళికలు (1966-69)**

32. నాల్గో ప్రణాళికను వెంటనే ఎందుకు అమలు చేయలేదు?

**జ:దేశంలోని అనిశ్చిత పరిస్థితుల కారణంగా (చైనాయుద్ధం 1962, పాకిస్తాన్ యుద్ధం 1965)**

33. మూడో ప్రణాళిక కాలంలో యుద్ధాలతోపాటు ఏర్పడిన మరొక సమస్య ఏది?

**జ:తీవ్ర కరువు**

## వార్షిక ప్రణాళికలు (1966-69)

34. వార్షిక ప్రణాళికలు మొదటిసారిగా ఎప్పుడు వచ్చాయి?

**జ:మూడో ప్రణాళిక తర్వాత (1966-69)**

35. 1966-69 కాలాన్ని ఏమంటారు?

**జ:ప్రణాళికల అధికారిక విరామ కాలం**

**(ప్లానింగ్ హాలిడే)**

36. మొదటి వార్షిక ప్రణాళిక (1966-67) పరివ్యయం ఎంత? **జ: 79.25 కోట్లు**

37. మొదటి వార్షిక ప్రణాళికకు కేంద్రప్రభుతం ఎంత సహాయం చేసింది? **జ: 50 కోట్లు**

38. మొదటి వార్షిక ప్రణాళిక (1966-67) కు కేటాయించి మొత్తం వ్యయం ఎంత?

**జ:93.40 కోట్లు**

39. రెండో వార్షిక ప్రణాళిక (1967-68)కు కేటాయించి మొత్తం? **జ: 74.87 కోట్లు**

40. రెండో వార్షిక ప్రణాళిక (1967-68)కు ఖర్చు ఎంత? **జ: 71.45 కోట్లు**

41. మూడో వార్షిక ప్రణాళిక (1968-69)కు పరివ్యయం ఎంత?

**జ:72.13కోట్లు**

42. మూడో వార్షిక ప్రణాళిక (1968-69)కు అయిన వాస్తవ వ్యయం ఎంత?

**జ:69.21కోట్లు**

43. వార్షిక ప్రణాళికలను ఎలా పిలవొచ్చు?

**జ: పిగ్మి ప్రణాళికలు**

44. హరిత విప్లవం ఎప్పుడు ప్రారంభించారు?

**జ:1966 (1966-67 మొదటి వార్షిక ప్రణా ళికా కాలంలో)**

45. హరిత విప్లవానికి మూలం?

**జ:అధిక దిగుబడిని ఇచ్చే వంగడాలు**

46. హరిత విప్లవానికి విభిన్న పేర్లు ఏవి?

**జ:గోధుమ విప్లవం, సస్య విప్లవం, ఆకుపచ్చ విప్లవం, వ్యవసాయ విప్లవం.**

47. రాష్ట్రంలో జనాభా నియంత్రణ కోసం మొదటిసారిగా ట్యూబెక్టమీ క్యాంప్ ఎక్కడ నిర్వహించారు?

**జ:కృష్ణా జిల్లాలోని గన్నవరంలో (1966-67)**

48. 1968లో ఆధునిక వ్యవసాయ పరికరాల తయారీ కోసం స్థాపించిన సంస్థ?

**జ:ఏపీఏఐడీసీ - ఆంధ్రప్రదేశ్ అగ్రికల్చరల్ ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్**

49. వార్షిక ప్రణాళిక కాలంలో చిన్నతరహా నీటి వనరుల అభివృద్ధి కోసం ఏర్పాటు చేసిన పథకం? **జ: గొట్టపు బావుల పథకం**

50. వెటర్నరీ బయలాజికల్ రీసెర్చ్ ఇన్‌స్టి ట్యూట్ ఎక్కడ నెలకొల్పారు?

**జ:హైదరాబాద్ -1969లో**

**(పశువైద్యానికి సంబంధించింది)**

51. గోదావరి జల వివాద ట్రిబ్యునల్ (1969) ఏ రాష్ట్రాలకు సంబంధించింది?

**జ:ఆంధ్రప్రదేశ్, ఒరిస్సా, మధ్యప్రదేశ్**

52. వార్షిక ప్రణాళికల కాలంలో 'నూనె సాంకేతిక పరిశోధనా కేంద్రం' ఎక్కడ నెలకొల్పారు?

**జ: అనంతపురం**

53. పశుగ్రాస మిశ్రమ దానా కేంద్రాలు ఎక్కడ నెలకొల్పారు?

**జ: గుడ్లవల్లేరు, భువనగిరి**

54. వార్షిక ప్రణాళికల కాలంలో ఉత్పత్తిని ప్రారంభించిన విద్యుత్ కేంద్రాలు?

**జ:ఎగువ సీలేరు జల విద్యుత్ కేంద్రం, కొత్తగూడెం విద్యుత్ కేంద్రం**

55. శ్రీశైలం జల విద్యుత్ ప్రాజెక్ట్ నిర్మాణం ఎప్పుడు ప్రారంభమైంది?

**జ:మార్చి 29, 1969**

56. 'బేకన్ ఫ్యాక్టరీ' ఎక్కడ నిర్మించారు?

**జ:కృష్ణా జిల్లా, గన్నవరంలో**

57. బేకన్ ఫ్యాక్టరీ ఉత్పత్తి కోసం ఏర్పాటు చేసిన పథకం?

**జ: పందుల అభివృద్ధి పథకం (1967)**

58. మత్స్య పరిశ్రమ అభివృద్ధి కోసం శీతల కేంద్రాలను ఎక్కడ ప్రారంభించారు?

**జ:నెల్లూరు, నాగార్జున సాగర్**

59. క్వాలిటీ మార్కింగ్ సెంటర్ ఎక్కడ ఏర్పాటు చేశారు?

**జ:సనత్‌నగర్ (హైదరాబాద్) - 1969**

60. క్వాలిటీ మార్కింగ్ సెంటర్ విధి?

**జ:వస్తువుల నాణ్యతను ధ్రువీకరిస్తుంది.**

61. వార్షిక ప్రణాళికల కాలంలో ప్రభుత్వం 'గాజు పింగాణి కర్మాగారం' ఎక్కడ స్థాపిం చింది?

జ: **గూడూరు (నెల్లూరు జిల్లా)**

62. ఈసీఐఎల్ (ఎలక్ట్రానిక్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్)ని ఎక్కడ ప్రారంభించారు?

జ: **హైదరాబాద్, 1967**

63. హెచ్ఎంటీ (హిందూస్థాన్ మెషీన్ టూల్స్) ని హైదరాబాద్‌లో ఎప్పుడు ప్రారంభిం చారు? **జ: 1967**

64. ఆర్ఈసీ (రూరల్ ఎలక్ట్రిఫికేషన్ కార్పొ రేషన్) హైదరాబాద్‌లో ఎప్పుడు ప్రారంభించారు?**జ: 1969**

65. ఆంధ్రప్రదేశ్‌లో భూసార పరిరక్షణ పరిశో ధనా కేంద్రాలను ఎక్కడ ఏర్పాటు చేశారు?

జ: **విజయవాడ, అనంతపూర్**

66. నాలుగో ప్రణాళిక (1969–74) కేటాయింపులు వరుసగా (అధిక ప్రాధాన్యత ఉన్నవి)

జ:1. విద్యుత్ రంగం – 42.46 శాతం

2. నీటి పారుదల – 27.84 శాతం

3. సామాజిక, కమ్యూనిటీ సేవలు – 12.42 శాతం

67. నాలుగో ప్రణాళికకు కేటాయించిన మొత్తం పరివ్యయం ? **జ: 452 కోట్లు**

68. నాలుగో ప్రణాళికకు కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన సహాయం ఎంత?

**జ:230 కోట్లు**

69. నాలుగో ప్రణాళిక వాస్తవిక ఖర్చు ఎంత? **జ: 448.87 కోట్లు**

70. నాలుగో ప్రణాళిక వృద్ధి లక్ష్యం?

**జ:5.7**

71. నాలుగో ప్రణాళిక సాధించిన వాస్తవ వృద్ధి? **జ: 2.5**

72. 1969లో రాష్ట్రమంత్రి వర్గ తీర్మానంతో ఏర్పాటు చేసిన ప్రాంతీయ బోర్డులు?

**జ:1. టి.డి.బి. – తెలంగాణ డెవలప్‌మెంట్ బోర్డ్ 2.ఆర్.డి.బి. – రాయలసీమ డెవలప్‌మెంట్ బోర్డ్**

73. తెలంగాణ అభివృద్ధి బోర్డుకు ఎన్ని కోట్ల నిధిని ఏర్పాటు చేశారు? **జ: 45 కోట్లు**

74. తెలంగాణ ప్రాంత ప్రత్యేక నిధుల్లో 28 కోట్లు ఖర్చు చేయకుండా మిగిలాయని అంచనా వేసిన కమిటీ?

జ: **భార్గవ కమిటీ**

75. ప్రణాళికా వ్యయంలో వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి ఎంత కేటాయిం చాలని సూచించారు?

జ: **10 శాతం నిధులు**

76. నాలుగో ప్రణాళికలో ఏర్పాటు చేసిన జల విద్యుత్ కేంద్రం?

**జ:కుంతల జల విద్యుత్ కేంద్రం (ఆదిలాబాద్)**

77. నాలుగో ప్రణాళిక కాలంలో నిధులు తెలంగాణ, రాయలసీమ, కోస్తా జిల్లాల మధ్య ఏ నిష్పత్తిలో కేటాయించారు?

జ: **5 : 3 : 2**

78. ఆంధ్రప్రదేశ్‌లో 10 + 2 + 3 విద్యా విధా నాన్ని ఎప్పటి నుంచి అమలు చేస్తున్నారు?

**జ: 1969–70**

79. ఇక్రిశాట్ ఎక్కడ ఏర్పాటు చేశారు?

**జ:హైదరాబాద్ (1972) (ఇది యు.ఎన్.ఒ. అనుబంధ సంస్థ)**

80. ఇక్రిశాట్ అభివృద్ధి చేసిన వంగడాలు?

**జ: వేరుశనగ (ఈ వంగడాలను ఉపయోగించి అనంతపురం జిల్లాలోని రైతులు 80% అధిక దిగుబడిని సాధించారు.)**

81. నాలుగో ప్రణాళిక కాలంలో రాష్ట్రంలో అమలుచేసిన వివిధ పథకాలు?

**జ:1. 1969 – ఎస్.ఎఫ్.డి.ఎ. – స్మాల్ ఫార్మర్స్ డెవలప్‌మెంట్ ఏజెన్సీ**

**2. 1970 – ఎం.ఎఫ్.డి.ఎ. – మార్జినల్ ఫార్మర్స్ డెవలప్‌మెంట్ ఏజెన్సీ**

**3. 1973 – డి.పి.ఎ.పి.– డ్రాట్‌ప్రోన్ ఏరియా ప్రోగ్రాం**

SAKSHI